# దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ దేవతమూర్తుల ప్రతిష్ట మహోత్సవానికి ఏర్పాట్లు





**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** వర్గల్ మండలంలోని దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ దేవతమూర్తుల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్థులు సన్నాహాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి గారు గౌరవనీయులు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గార్లను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వాన పత్రికను వారు స్వయంగా అందజేశారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ దేవతలకు ప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలు, భక్తుల సేవలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజల ఆత్మీయతతో ఈ వేడుకకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, నాయకులు జగన్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలంతా ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ముందడుగు వేస్తున్నారు.

# బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి గ జోగు ప్రకాష్, సుంచు విజేందర్ లు ఎన్నిక బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జనగామ జిల్లా కమిటీ 18 మందితో ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగ జోగు ప్రకాష్ జిల్లా ప్రధాన కారదర్శి గా సుంచు విజేందర్ కోశాధికారి గా మంద సంపత్ గౌరవ అధ్యక్షులు గ తాండ్ర ఆనందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్,సుంచు విజేందర్ లు మాట్లాడుతూ జనగామ జిల్లాలో భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. జిల్లాలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్సి సంస్థకు 463 కోట్లు దోచి పెట్టారని సిఎస్సి సంస్థ నిర్వహిస్తున్న టెస్టుల వల్ల కార్మికులకు ఏ రకమైన ఉపయోగం లేదని టెస్టులు చేసి రోగాన్ని గుర్తించి వదిలేస్తే కార్మికుల ఆరోగ్యం బాగుపడదని వారు హితవుపలికారు. కావున సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు కోసం జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ నిధులను వెంటనే విడుదల చేసి రెన్యువల్ కానీ వేలాదిమంది బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని లేదంటే కార్మికుల సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు రాబోయే కాలంలో భవన మరియు ఇతర రంగాల కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా అన్నబోయిన రాజు కచ్చ గళ్ళ వెంకటేష్ గంపల మహేష్ సహాయ కార్యదర్శిలుగా గంగారబోయిన మల్లేష్ రాజ్ తుడుం మధు ఎడ్ల బిక్షపతి కమిటీ సభ్యులుగా మంద బాబు జరిపోతుల




యాకస్వామి ఎర్ర సుధాకర్ బాబు మానేపల్లి బిక్షపతి కిష్టయ్య లు ఎన్నికయ్యారు

# ఆదివాసి లారా అల్లూరి జిల్లా ని కాపాడుకుందాం

**ఆదివాసి జిల్లా లేకుండా చేసే కుట్ర జరుగుతుంది**

**....... ఆదివాసి సంక్షేమ పరిషత్**

**సామాన్యుడి అస్త్రం పార్వతిపురం :** ఆదివాసి ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ ఆదివాసులు మేల్కోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను బుధవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. పార్వతిపురం మన్నెం జిల్లా పేరుకి ఆదివాసి జిల్లా అయినప్పటికీ దాని హెడ్ క్వార్టర్ పార్వతీపురం అంటే అది మైదాన ప్రాంతం, పార్వతిపురం ఏజెన్సీ అయినప్పటికీ అది ప్రస్తుతం ఏజెన్సీగా సెలవనిలో లేదు. ఇక ఏలూరు జిల్లాలో ఉన్న ఐదు ఏజెన్సీ మండలాలు కూడా మైదాన ప్రాంత హెడ్ క్వార్టర్ జిల్లాలోని ఉన్నాయి. ఉన్న ఒక్క గని ఒక్క ఆదివాసి జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా. మనవడిగే రంపచోడవరం డిమాండ్ న్యాయమైన కోరిక కానీ అది శాస్త్రీయతా పేరుతో, అలాగే మనం చెప్పుకునే దూర భారాల పేరుతో అల్లూరి జిల్లా ని చీల్చాలని చూస్తున్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాట ఫలితంగా ఆ రోజే రాజమండ్రి లో కలపకుండా ఉద్యమము చేయడం వలన రంపచోడవరం నియోజకవర్గం అల్లూరు జిల్లాల్లో చేర్చబడ్డాయి. అప్పుడు హెడ్ క్వార్టర్ గా పాడేరని ఏర్పాటు చేయడం జరిగింది. పక్క ఏజెన్సీ జిల్లా అది కూడా ఏజెన్సీ హెడ్ క్వార్టర్లు ఉండటం అంటే ఇది ఆదివాసులకు భవిష్యత్తులో ఒక వరంగానే భావించాలి. దూరబారాలు పేరుతోటి మనం ఒక కొత్త నినాదము బయటకి తీసుకురావడం వలన రంపచోడవరం నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలిపే కుట్రలకు మనమే దారి చూపిస్తున్నాము. తిరిగి మల్ల మైదాన ప్రాంతం ఉన్నటువంటి తూర్పుగోదావరి జిల్లాలోకి వెళుతున్నాయి. ఏలూరు ఏజెన్సీ ప్రాంతాన్ని రంపచోడవరం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాన్ని కలిపి ప్రత్యేక జిల్లా చేస్తే సంతోషకరమే కానీ శాస్త్రీయంగా చట్టపరంగా అది సాధ్యం కాదు అంటూ దాటివేస్తారు. ఒకవేళ ఏదో రకంగా సాధ్యమైనప్పటికీ దాన్ని నాన్ ట్రైబల్స్ చేయనివ్వరు కూడా. దూరమో భారమో మనకంటూ ఒక ప్రత్యేక ఆదివాసి జిల్లా ఉంది ఆ జిల్లాని కూడా కాపాడుకోలేని స్థితిలో మనం మిగిలిపోతున్నాం. గత ప్రభుత్వం మంచి చేసిందో చెడు చేసిందో పక్కన పెడితే ఇది రాజకీయ పార్టీల మీద చేస్తున్న రాజకీయ ప్రకటన కాదు అల్లూరు జిల్లా ఆదివాసులకు ఒక వరమే. ఆదివాసుల ఐక్యత అంటూ నినాదాలు చేసుకునే మనం పాడేరా ఆదివాసులతో కలిసి ఉండటానికి మనకేంటి ఇబ్బంది. మన ఆదివాసి మిత్రులు కాస్త బుర్ర పెట్టి ఆలోచిస్తే ఒక్క ఆదివాసి జిల్లా నైనా ఆంధ్రప్రదేశ్లో చూడగలము. లేదంటే యధాతధ ప్రజారాజ పూర్వపు 13 జిల్లాల్లో ఉన్నప్పుడు ఎలా ఉన్నాము మళ్లీ ఇప్పుడు



అదే పరిస్థితి. అంతేకాదు అసలు అల్లూరి జిల్లాకు పాడేరు హెడ్ క్వార్టర్ కూడా ఉండదు. తీసుకెళ్లి మాడుగులు నియోజకవర్గంలో కలుపుతారు. ఎందుకంటే రంపచోడవరం నియోజకవర్గం న్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపితే అల్లూరు జిల్లాలో మిగిలేది 11 మండలాలు మాత్రమే. మన ప్రాంతం విస్తీర్ణపరంగా పెద్దగా ఉండొచ్చు కానీ జనాభా పరంగా తక్కువ సంఖ్య ఉన్నవాళ్లము. జిల్లాల విభజన అనేది విస్తీర్ణం చూసి ఇవ్వరు. గత ప్రభుత్వం తప్పుడు తడకలుగా జిల్లాల విభజన చేసిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిపై బురద చల్లుతూ కొత్త జిల్లాలను తెరమీదకి తీసుకొచ్చి. కొత్త జిల్లాలు చేయాలనుకుంటే పాత ప్రభుత్వం మీద బురద జలాల్సిన అవసరం లేదు. రాజకీయంగా ఇది ఒక భాగం. రేపు ఇంకో ప్రభుత్వం కూడా వచ్చి ఇప్పుడు చేసిన జిల్లాలు తప్పని ప్రస్తుత ప్రభుత్వాన్ని తర్వాత వచ్చిన ప్రభుత్వం నిందిస్తుంది. ఇటువంటి రాజకీయ కుట్రలో మనం భాగమైతే మనకు నష్టమే. అసలు ఆదివాసి జిల్లా అనే లేకుండా కుట్ర చేస్తుంది. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు గత ప్రభుత్వం చుట్టం కాదు ప్రస్తుత ప్రభుత్వం వ్యతిరేకి కాదు. ఆదివాసుల కోసం ఉన్న ఒక్క జిల్లానైనా కాపాడుకునే ప్రయత్నం చేద్దాం. అల్లూరి జిల్లా కాపాడుకుందాం ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం. మేలుకో ఆదివాసి ఏనుకో ఏజెన్సీ.

## మృతి చెందిన పీర్ హమ్మద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాది మంత్రి అడ్లురి

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీర్ మహమ్మద్ మృతి పట్ల దిగ్భ్రాంతి చెందిన సంక్షేమ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్,**



**సామాన్యుని అస్త్రం ధర్మారం :** మేడారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ పీర్ మహమ్మద్ గారు గుండె పోటు తో మృతి చెందడం జరిగింది,ఈ విషయం తెలిసిన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ప్రగాఢ సానుభూతి తెలిపి,అంతక్రియల కోసం 10000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్ల నాయక్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య మృతుని కుటుంబ సభ్యులకు అందిచడం జరిగింది, ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్,వైస్ చైర్మన్ అరిగే లింగయ్య,మేడారం ప్రెసిడెంట్ ఉత్తమ్ రాజయ్య, ఆవుల రాజేశం,జిల్లా సెక్రటరీ కమలేష్,ఇరెపల్లి శ్రీను,మగ్గిడి తిరుపతి, భషీర్, కట్ట స్వామి,కొమ్మ శ్రీను,తమ్మన్నావేణి నాగరాజు, చేనేల్లి విజయ్,కట్ట నర్సింగం, మహేష్,విజయ్,తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు

## గజ్వేల్లో బీసీ నేత ఎమ్మెల్యే కాకపోవడం దురదృష్టకరం.

**రాబోవు రోజులు బీసీ నాయకులదే రాజకీయం.**

**టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గజ్వేల్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటికి ఒక్క బీసీ నేత ఎమ్మెల్యే కాకపోవడం దురదృష్టకరం అని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో పార్టీ జెండాను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కు గజ్వేల్, అల్లుడికి సిద్దిపేట, కొడుకు కేటీఆర్ కు సిరిసిల్ల నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలను చేసుకున్నారు కేసీఆర్ అన్నారు.వారు పోటిల్లో ఉన్న ప్రాంతాల్లో బీసీలను పోటీ లేకుండా చేశారని ఆయన దుయ్యబట్టారు.పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోవు రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం అని ఆయన ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జ్యోతి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి బిక్షపతి గజ్వేల్ టిఆర్పి నాయకులు ఇంద్రాగౌడ్,నర్సింగ్, స్వామి తదితరులు పాల్గొన్నారు


## డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యం

**నీటి ప్రభావంలో డీసిఎం వ్యాను మరియు డ్రైవరు కొట్టుకుపోవడం జరిగింది**






**సామాన్యుడి ఆస్త్రం వైరా :** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం అంజనపురం వద్ద నిమ్మ వాగులో డీసీఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల వరదలో వాహనంతో పాటు డ్రైవర్ కూడా కొట్టుకుపోవడం జరిగింది విషయం తెలుసుకున్న జిల్లా యంత్రాగా అధికారులు ముమ్మరంగా గాలింపులు చేపట్టారు స్థానిక పోలీసులు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపులు చేపట్టినప్పటికీ డీసీఎం వ్యాను మరియు డ్రైవర్ ఆచూకీ అనేది కనబడలేదు అధిక వర్షాలు కురవడం వల్ల వరద ప్రభావము అధికముగా ఉండడంవల్ల ప్రస్తుతము డీసీఎం వ్యాన్ నీటిలో మునిగిపోవడం ఎంతసేపటికి బృందాలు వెతికినప్పటికీ ఆచూకీ అనేది కనపడలేదు జన్నారం గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకోగా డ్రైవరు నిర్లక్ష్యము వల్ల ఈ ప్రమాదము జరిగిందని నీటి ప్రభావము ఎక్కువగా ఉంది ఇటువైపుగా రావద్దు అని చెప్పినప్పటికీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వంతెన దాటాలని ప్రయత్నించడంలో సగం దూరం రాగానే వ్యాను నీటి ప్రభావానికి కొట్టుకుపోవడం జరిగింది ఈ ప్రమాదం జరగడానికి డ్రైవర్ నిర్లక్ష్యం అని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది జిల్లా ఉన్నతాధికారులు ఈ ప్రమాదం జరిగిన కొన్ని గంటలలోనే చేరుకొని ఇక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు ప్రజలు కూడా అప్రమతంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు




# విటమిన్ బి12 లోపం ఉన్న వారు తినాల్సిన వెజిటేరియన్ ఫుడ్స్


విటమిన్స్ సరైన విధంగా శరీరానికి అందితేనే అన్ని మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. ఏ విటమిన్ లోపం తలెత్తినా సరే అది పూర్తిగా ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడున్న లైఫ్ స్టైల్ కారణంగా చాలా మంది విటమిన్స్ గురించి అసలు పట్టించుకోవడం లేదు. ఏది పడితే అది ఎప్పుడు పడితే అప్పుడు తింటున్నారు. వాటి ద్వారా విటమిన్స్ అందుతున్నాయా లేదా అని గమనించడం లేదు. ఈ నిర్లక్ష్యమే ఎన్నో అనారోగ్యాలకు దారి తీస్తోంది. ముఖ్యంగా చాలా మందిలో విటమిన్ డి లోపం తలెత్తుతోంది. ఆ తరవాత ఎక్కువ మందిలో కనిపించే సమస్య ఏంటంటే విటమిన్ బి12 లోపం. ఎర్ర రక్త కణాలు సరైన విధంగా ఉత్పత్తి అవ్వాలన్నా, శరీరానికి కావాల్సిన ఎనర్జీ అందాలన్నా విటమిన్ బి 12 తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే నాన్ వెజ్ లో విటమిన్ బి12 ఎక్కువగా ఉంటుంది. వెజిటేరియన్ ఫుడ్స్ లో విటమిన్ బి12 ఎక్కువగా ఉండే ఫుడ్స్ లో ముందు వరసలో ఉంటుంది పనీర్. ఇందులో ఈ విటమిన్ పాళ్లు ఎక్కువగా ఉంటాయి. అంతే కాదు. పనీర్ లో ప్రొటీన్, క్యాల్షియం కూడా ఎక్కువే. కండరాలు బలంగా మారాలన్నా, ఎముకలు ఆరోగ్యంగా ఉండాలన్నా పనీర్ రెగ్యులర్ గా తినాల్సి ఉంటుంది. పనీర్ తో బుర్జీ లేదా కర్రీ తయారు చేసుకుని తినవచ్చు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే..ఎక్కువగా పనీర్ ని డీప్ ఫ్రై చేయడం వల్ల అందులో ఉండే విటమిన్ బి 12 మోతాదు తగ్గిపోతుంది. కాస్తంత రోస్ట్ చేసి సలాడ్స్ లో యాడ్ చేసుకున్నా సరిపోతుంది. పనీర్ తో పాటు పెరుగులోనూ విటమిన్ బి 12 అధికంగానే ఉంటుంది. పెరుగు రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల జీర్ణ శక్తి పెరగడంతో పాటు ప్రోబయాటిక్స్ అందుతాయి. ఇది విటమిన్ బి 12 నీ అందిస్తుంది. అన్నంతో పాటు పెరుగు తినడం చాలా మంచిది. అయితే షుగర్ వేసిన యోగర్ట్ మాత్రం వీలైనంత వరకూ అవాయిడ్ చేయడం బెటర్. పెరుగు, పనీర్ లోనే కాదు. చీజ్ లో కూడా విటమిన్ బి12 బాగానే ఉంటుంది. సాండ్ విచ్, రోటీ రోల్ లేదా దోశలల్లో చీజ్ యాడ్ చేసుకుని తినడం వల్ల ఈ విటమిన్ ని పొందవచ్చు. ఇక అన్నింటి కన్నా ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మష్ రూమ్స్ గురించే. పుట్టగొడుగులు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. మెదడు పని తీరు మెరుగవడంతో పాటు ఎముకలు, కండరాలు బలంగా మారతాయి. మష్ రూమ్స్ లో మినరల్స్, విటమిన్స్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. వీటిలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని పెంచుతాయి. ఇన్ని పోషకాలున్న పుట్టగొడుగులలో విటమిన్ బి12 కూడా అధికంగానే ఉంటుంది. మష్ రూమ్స్ తో కర్రీ చేసుకోవచ్చు. లేదా సలాడ్స్, సూప్స్ లో కలుపుకుని తినవచ్చు. అయితే మష్రూమ్స్ ని వండే ముందు మాత్రం కచ్చితంగా నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్ అవసరమే ఉండదు అని చెబుతుంటారు. అన్ని రకాల పోషకాలుంటాయి ఈ ఫ్రూట్ లో. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యాపిల్స్ చాలా బాగా తోడ్పడతాయి. ముఖ్యంగా డయాబెటిస్ ని కంట్రోల్ చేయడంతో పాటు క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. అందుకు

# పంచదారని మానేస్తే చాలు అధిక బరువు తగ్గడం ఖాయం



చక్కెర తినడం నోటికి తృప్తిగానే ఉండొచ్చు. కానీ, దీని వల్ల ఎన్నో హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయి. బరువు పెరగడం దగ్గర్నుంచీ చర్మ సమస్యలు, జుట్టు సమస్యల వరకూ ఎన్నో ప్రాబ్లమ్స్ పంచదారతోనే వస్తాయి. కేవలం పంచదార మాత్రమే కాదు, దాంతో తయారైన స్వీట్స్, కుకీస్, పేస్ట్రీస్ ఇలా ఏ రూపంలో తీసుకున్నా వాటి వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ చాలానే ఉంటాయి. అందుకే, పంచదార అస్సలు మంచిది కాదని చాలా మంది చెబుతుంటారు. ఇదే విషయం గురించి డాక్టర్ జ్యోతి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. పంచదారతో వచ్చే సమస్యల గురించి మాట్లాడుతూ దీనిని అవాయిడ్ చేయాలని చెబుతున్నారు. ముఖ్యంగా, ఎన్ని రోజులు అవాయిడ్ చేస్తే రిజల్ట్ ఉంటుందో కూడా చెబుతున్నారు. ఆమె ప్రకారం షుగర్‌ని అవాయిడ్ చేస్తే ఏమవుతుందంటే పంచదారని అవాయిడ్ చేయడం వల్ల బాడీలో డీటాక్సీఫికేషన్ అవుతుంది. బాడీలో పేరుకుపోయిన ట్యాక్సిన్స్ అన్నీ కూడా చాలా వరకూ డీటాక్స్ అవుతాయి. దీంతో హెల్త్‌కి చాలా మంచిది. పంచదార మనం రెగ్యులర్‌గా తీసుకున్నప్పుడే మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది. దీంతో క్రేవింగ్స్ పెరిగి ఎక్కువగా తీసుకుంటాం. దీంతో కేలరీలు కూడా పెరుగుతాయి. ఎప్పుడైతే మనం షుగర్‌ని అవాయిడ్ చేస్తామో ఆటోమేటిగ్గా క్రేవింగ్స్ తగ్గుతాయి. కేలరీలు కూడా తగ్గుతాయి. పంచదారని అవాయిడ్ చేస్తే బాడీలో పేరుకుపోయిన ఎక్స్‌ట్రా ఫ్యాట్ తగ్గుతుంది. అంటే చాలా వరకూ బరువు కూడా తగ్గుతారు. ఫ్యాట్ కారణంగా వచ్చే ఇతర సమస్యలు కూడా దూరమవుతాయి. సన్నగా కావాల్సిన వారు, ఉన్న బరువుని తగ్గించుకోవాలనుకునేవారు షుగర్‌ని అవాయిడ్ చేసి చూడండి. దీంతో చాలా వరకూ రిజల్ట్ ఉంటుంది. ఇన్సులిన్ స్టేబుల్‌గా ఉంటుంది. దీంతో చాలా వరకూ బాడీలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. ఈ కారణంగా బాడీలో మంట, వేడి వాటంతట అవే తగ్గిపోతాయి. కాబట్టి, షుగర్‌ని అవాయిడ్ చేయడం చాలా మంచిది. ఈ కారణంగా బాడీలో మంట దానంతట అదే తగ్గుతుంది. ఇన్‌ఫ్లమేషన్ దూరం కావడం వల్ల ఇతర సమస్యలు కూడా దూరమవుతాయి. ఇన్ని రోజులు పంచదారకి అలవాటుపడిన మన ప్రాణం పంచదార లేకుండా అల్లాడిపోతుంది. కాబట్టి, ఒక్కసారిగా మానేయకుండా దానిని మెల్లిమెల్లిగా తగ్గించండి. దీనికోసం 2 టీస్పూన్ల పంచదార వాడే వారు 1 స్పూన్ 1 స్పూన్ వాడే వారు అరటీస్పూన్ ఇలా తగ్గించుకుంటూ మొత్తానికే దానిని అవాయిడ్ చేసి చూడండి.

# కళ్ల కింద డార్క్ సర్కిల్స్.. సహజ నివారణలతో తక్షణ ఉపశమనం



ఆధునిక జీవనశైలిలో మహిళల్లో సర్వసాధారణంగా కనిపిస్తున్న సౌందర్య సమస్యల్లో కళ్ల కింద నల్లటి వలయాలు (డార్క్ సర్కిల్స్) ఒకటి. పని ఒత్తిడి, హార్మోన్ల మార్పులు, నిద్రలేమి, అలాగే మొబైల్, కంప్యూటర్ స్క్రీన్ల ముందు ఎక్కువ సమయం గడపడం వంటి కారణాల వల్ల ఈ సమస్య మరింత పెరుగుతోంది. చుట్టూ ఉన్న చర్మం కంటే కళ్ల కింద చర్మం సున్నితంగా, పల్చగా ఉండటం వల్ల అలసట, రక్తనాళాల ఛాయలు సులభంగా కనిపిస్తాయి. అయితే, ఈ డార్క్ సర్కిల్స్ కోసం ఖరీదైన ఉత్పత్తులపై ఆధారపడాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో లభించే సహజ పదార్థాలతోనే ఈ సమస్యను సులువుగా తగ్గించుకోవచ్చు. డార్క్ సర్కిల్స్ నివారణలో పాలు, బంగాళాదుంపల శక్తి అద్భుతమైనది. చల్లని పాలలో చర్మాన్ని పోషించే విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ ఎ, బి6) ఉంటాయి, ఇవి చర్మాన్ని మృదువుగా ఉంచి, నల్లటి ఛాయను తగ్గిస్తాయి. అలాగే, బంగాళాదుంపల్లో బ్లీచింగ్ గుణాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మం రంగును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ రెండు పదార్థాలను ఉపయోగించాలంటే, ముందుగా చల్లని పచ్చి పాలు లేదా తాజా బంగాళాదుంప రసాన్ని తీసుకోవాలి. ఆ తర్వాత దూదిని అందులో ముంచి, కళ్ల కింద భాగంలో ఉంచి సుమారు 20 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలి. అనంతరం చల్లని నీటితో కళ్లను శుభ్రం చేసుకోవడం వలన మంచి ఫలితం కనిపిస్తుంది. శీతలీకరణ (కూలింగ్) ప్రభావం ఉన్న పదార్థాలు కళ్ల కింద వాపును, నల్లటి ఛాయను తగ్గించడానికి బాగా పనిచేస్తాయి. బంగాళాదుంప, కీరా (దోసకాయ) ముక్కలు ఈ విషయంలో చాలా ప్రభావవంతమైనవి. కీరాలో అధిక నీటి శాతం, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి అలసిన కళ్లకు ఉపశమనం కలిగించి, చర్మానికి తేమను అందిస్తాయి. తాజా కీరా లేదా బంగాళాదుంప ముక్కలను సన్నగా తరిగి, వాటిని నేరుగా కళ్ల కింద 10 నిమిషాలు ఉంచడం లేదా సున్నితంగా రుద్దడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఈ ప్రక్రియను రోజుకు ఒకటి లేదా రెండుసార్లు చేయడం వలన డార్క్ సర్కిల్స్‌పై స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ఈ సహజ నివారణలు పాటించడంతో పాటు, జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసుకోవడం డార్క్ సర్కిల్స్ సమస్యను పూర్తిగా నియంత్రిస్తుంది. రోజుకు కనీసం 7-8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవడం తప్పనిసరి. అలాగే, మొబైల్, కంప్యూటర్ స్క్రీన్ సమయాన్ని తగ్గించడం లేదా మధ్యమధ్యలో కళ్లకు విశ్రాంతి ఇవ్వడం అలవాటు చేసుకోవాలి. శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండటం (ఎక్కువ నీరు తాగడం) కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నిరంతర ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా ధ్యానం వంటివి సాధన చేయడం వలన కళ్ల కింద నల్లటి వలయాలు మళ్లీ రాకుండా నివారించుకోవచ్చు.

# సీతాఫలాల్ని తింటే జీర్ణ సమస్యలు దూరం



సీతాఫలాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, ఫైబర్, నేచురల్ ఎనర్జీ బూస్టర్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి గుణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని బలంగా చేసి సీజనల్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడమే కాకుండా సీతాఫలాలు చాలా హెల్త్ ప్రాబ్లమ్స్‌కి చెక్ పెడతాయి. ముఖ్యంగా, ఇవి తినడానికి ఎంత రుచిగా ఉంటాయో అంతకు మించిన ఆరోగ్యం కూడా. సంవత్సరం మొత్తం మామిడిపండ్ల కోసం ఎంత మంది ఎదురుచూస్తారో.. సీతాఫలాలకోసం కూడా అలానే ఎదురుచూస్తారు. అసలు వీటిని మన డైట్‌లో యాడ్ చేస్తే దూరమయ్యే సమస్యలు అన్ని ఇన్నీ కావు. సీతాఫలాల్లో ఎక్కువగా మెగ్నీషియం, పొటాషియం కంటెంట్ ఉంటుంది. ఇవి రెండు బీపిని తగ్గించి గుండె పనితీరుని మెరుగ్గా చేస్తాయి. దీంతో గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుంది. ఇందులోని విటమిన్ సి కారణంగా ఇమ్యూనిటీ బలంగా మారడమే కాకుండా చర్మ ఆరోగ్యం కూడా మెరగవుతుంది. అంతేకాదు, ఇందులోని గుణాలు కొన్ని రకాల క్యాన్సర్స్‌ని దూరం చేస్తాయని చెబుతారు. సీతాఫలాల్లో పుష్కలంగా ఫైబర్ ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి. మలద్ధకం, అసిడిటీ, గ్యాస్ తగ్గుతాయి. అంతేకాదు. ఇందులోని ఫైబర్ కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఎక్కువ కేలరీలు తీసుకోకుండా ఉంటారు. దీంతో బరువు పెరుగతామన్న భయం కడా ఉండదు. చాలా మందికి తిన్న వెంటనే లేదా, నార్మల్‌గానే స్వీట్స్ తినాలనే కోరిక ఉంటుంది. అలాంటి వారు సీతాఫలాల్ని తింటే చాలా వరకూ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఇందులోని తీపి గుణం మనకి ఆ క్రేవింగ్స్ లేకుండా చేస్తాయి. దీంతో పాటు కేలరీలు తక్కువగా తీసుకుని బరువు తగ్గాలనుకునేవారు ఈ పండుని తినొచ్చు. దీంతో పాటు పీసీఓఎస్ వంటి సమస్యల్ని కడా సీతాఫలాలు దూరం చేస్తాయి. సీతాఫలాల్లో ఎక్కువగా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడడమే కాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. సీజన్‌లో వచ్చే సీజనల్ ఫలాలతో సీజనల్ ప్రాబ్లమ్స్ అయిన డెంగ్యూ, మలేరియా వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు. ఇందులో బి6 విటమిన్ ఉంటుంది. ఇది సెరటోనిన్, డోపమైన్స్‌ని రిలీజ్ చేసి డిప్రెషన్, ఆందోళనల్ని తగ్గిస్తుంది. ఈ కారణంగా మానసిక సమస్యల్ని తగ్గించుకోవచ్చు.

